# అభివృద్ధి పొందుచున్న సేవకులైన నాయకులు

బాబ్ బైహిల్ మరియు డేవిడ్ షిబ్లి

అనువాదము : రెవ. నోవాహు వల్లూరి

ప్రచురణ

ఫ్రంట్‌లైన్ రిసోర్స్

గ్లోబల్ అడ్వాన్స్ పరిచర్య, డల్లాస్, టెక్సాస్.

ప్రేమ, అభినందనలతో, మీ సేవ - జీవితము కొరకు

గ్లోబల్ అడ్వాన్స్ భాగస్వాములనుండి

గ్లోబల్ అడ్వాన్స్ కాన్ఫరెన్స్

ఫిబ్రవరి 27-28, 1-2, మార్చి 2003

సి.ఓ.టి.ఆర్. దొరతోట, భీమునిపట్నం

విశాఖపట్నం - 531163

దీనిలో ముద్రించబడిన వచనములన్నియు

పరిశుద్ధగ్రంథములోనివి.

*మీలో ఎవడైనను గొప్పవాడై యుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండవలెను. మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల, వాడు అందరికి దాసుడై యుండవలెను. మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రీతగు విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను ( మార్కు **10:43-45**).*

ఈ శక్తివంతమైన మాటలు క్రీస్తు పలికినవి. ఆయనే మనకు మాదిరి సేవకుడైన – నాయకుడు, ఆ మాటలు ఆయనను అనుసరించువారికి ప్రమాణము, మూల సూత్రములుగాను ఉన్నవి.

నీవు ఎదుగుచున్న సేవకుడవైన నాయకుడవు. నీ చేతిలో ఉన్న ఈ పుస్తకము క్రీస్తుకొరకు కార్యరూపము దాల్చుటకై సంపూర్తిగా ఎదుగునట్లుగా సహాయము చేయును.

నీవు క్రీస్తులోనికి నడిపించినవారికి అభివృద్ధి పొందుచున్న సేవకులైన నాయకులు అనే పుస్తకమును ఇచ్చుట ద్వారా, వారికి సత్వరమైన విశ్వాసమేగాక, స్థిరమైన విశ్వాసములోనికి తర్ఫీదును ఇచ్చునట్లుగా సహాయపడుదువు. అటువంటివారిని తిరిగి నీవు ఈ జీవితములో కలుసుకొనక పోయినను వారు విస్వాసములో స్థిరముగా ఉందురు.

ఈ పుస్తకము చిన్నదిగా ఉన్నదని నిరుత్సాహ పడవద్దు. ఇది శిష్యరికము మరియు నాయకత్వములలో అనుసరించదగు విధానాల మార్గదర్శి ఈ చిన్న పుస్తకము.

ఇది చాలా విలువైన సమాచారపు సంపద, పదిక్లుప్తమైన అంశములతో రూపొందించబడినది.

మీ జీవితములో, ఈ చిన్న మార్గదర్శిని సేవకులైన – నాయకత్వమును గూర్చి, విపులముగాను స్థిరమైన పునాది వేయుటకును సహాయపడును.

బాల్ బైహిల్
డేవిడ్ షిబ్లి

# అభివృద్ధి పొందుచున్న సేవకులైన నాయకులు

1. నూతన జన్మ
2. శిష్యరికము
3. వ్యక్తిత్వ శీలము
4. తీర్మానము
5. పిలుపు
6. నాయకత్వము

    అడుగు / ప్రశ్నించు

    నిర్ణయించు

    గురి నిలుపు

    వ్యవస్థీకరించు

    కార్యప్రణాళిక

    ఒక సంగతిని చూసే విధానము లేదా దృక్పధము

    బహిరంగోపన్యాసం

7. ఉదహరించు విధానము
8. జ్ఞాపకశక్తి
9. కార్య ఫలము
10. పరలోకము

    సాధనోపాయములు

# 1. నూతన జన్మ

*కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి 2 కొరింథి 5:17*

జీవితములో అతిప్రాముఖ్యమైన మరియు ఉత్తేజభరితముగా కనుగొనేవిషయం ఏమనగా దేవుని యొద్దకు మార్గమును కనుగొనుటయే. ఈ మార్గము సులభమైనదిగాను స్పష్టముగాను ఉంది.

### దేవుని యొక్క హృదయము నీవైపునకే ఉంది - ప్రేమ.

సమస్తమునకు సృష్టికర్తగా దేవుడు, సంపూర్ణుడు మరియు పరిశుద్ధుడు. ఆయన ప్రేమగల హృదయము నిన్ను ప్రేమిస్తుంది. ఆయన నీ పాపములనుండి నిన్ను కడుగవలెనని ఆశిస్తున్నాడు. ఆయన నీకు శాంతి గల మనసును, హృదయమును ఇచ్చి జీవించుటకు ఒక ఉద్దేశ్యమును, ఆయనతో పరలోకములో నుండుటకు నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను ఇవ్వాలని వాంఛకలిగి యున్నాడు.

*దేవుడులోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయనతన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహా. 3:16).*

*మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై ఉండుటకు తన కుమారుని పంపెను, ఇందులో ప్రేమ యున్నది (1యోహా. 4:10).*

### దేవుని కొరకు నీ అవసరత - క్షమాపణ మరియు సహవాసము.

నీ యొక్క అత్యవసరత ఏమనగా దేవుని నుండి నీవు క్షమాపణ పొంది ఆయనతో సహవాసమును తిరిగి పొందాలి. దేవునికి వ్యతిరేకముగా మానవ తిరుగుబాటు ఆయనతో ఉన్న సంబంధమును తెంపి వేసినది. ఈ తిరుగుబాటే పాపమునకు ప్రధాన కారణము మరియు అది ప్రపంచంలో విచారమును కలిగించినది.

*మనమందరము గొఱ్ఱెలవలె త్రోవతప్పిపోతిమి మనలో ప్రతివాడు తన కిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మనందరి దోషమును అతనిమీద మోపెను, (యెషయ 53:6).*

*ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23).*

### నీ కొరకు దేవుని సమృద్ధి - యేసుక్రీస్తు

మన స్వయంకృషితోను సత్క్రియలతోను మనము దేవుని చేరలేము. యేసుక్రీస్తు మానవ శరీరములో ఉన్న దేవుడు. ఆయన నిత్యుడైన దేవునికుమారుడు.

ఆయన మరణము మనందరి పాపములకు ప్రాయశ్చిత్తముగా దేవుడు అంగీకరించుటకు చేసిన ఒక బలియాగము. ఆయన చనిపోయి మూడవదినమున సజీవముగా తిరిగిలేచెను. అలాగున ఆయన పాపము మీదను, మరణము మీదను, నరకము మీదను విజయమును సాధించెను. పాపవిమోచన కొరకు దేవుడు చూపిన ఏకైక మార్గము మేదనగా క్రీస్తు అనుగ్రహించే క్షమాపణ, నూతన జీవము పొందుకొనుట. అది ఇప్పుడే పొందుకోవాలి.

*యేసు – నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు (**యోహా 14:6**).*

*దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే, ఆయనే క్రీస్తుయేసను నరుడు (**1తిమో 2:5**).*



## క్రీస్తుయెడల నీతీర్మానము - మారుమనస్సు మరియు విశ్వాసము.

క్రీస్తుకు సమర్పించుకొనుట అనగా నీ పాత జీవిత విధానమును విడచిపెట్టి, మరలుట. ఆ విధముగా క్రీస్తు వైపునకు తిరుగుటలో నీవు నీ పాపమునుండి నిన్ను నీవు రక్షించుకొను ప్రయత్నాలనుండి నీవు తిరుగుచున్నావు. ఈ నీ తీర్మానము యొక్క అర్ధము ఏమనగా నీ పాపములకు ఒకే ప్రాయశ్చిత్తము క్రీస్తు మరణములో జరిగినదని హృదయపూర్వకముగా విశ్వశించుటయే. యేసు తన విలువైన రక్తంముతో నిన్ను కొనినందువలన నీ జీవితము మీద అధికారము ఆయనయొద్దకు వెళ్ళినది. తీర్మానము చేసుకొనుటకు ఇదియే సరియైన సమయము.

*...తన్ను ఎందరంగీకరించిరో వారందరికి, అనగా తననామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను (**యోహాను 1:12**).*

*యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వశించిన యెడల నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును, ఎందుకనగా ప్రభువు నానమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును (**రోమా. 10:9,10,13**).*

ఇప్పుడే దీనిని నీ హృదయపూర్వక ప్రార్థనగా ఉంచుకొనుము. ప్రభువైన యేసు, నా కొరకు నీవు శిలువమీద మరణించినందులకై వందనములు. ఇప్పుడే, నా పాపములను బట్టి నేను పశ్చాత్తాప పడుతున్నాను, నీవు చిందించిన రక్తము నా సకల పాపములకు ప్రాయశ్చిత్తమని విశ్వాసించుచున్నాను. నీవు దేవుని కుమారుడవనియు, దేవుడే ప్రభుడవైన నిన్ను మృతులలోనుండి లేపితిరనియు నమ్ముచున్నాను. ఈసమయమందు నిన్ను నా సొంత రక్షకునిగా స్వీకరించి నా జీవితమును నీకు సమర్పించి నిన్ను ప్రభువుగా అంగీకరించుచున్నాను. నా ప్రార్థన

విన్నందులకై వందనములు, నా పాపములను క్షమించి నా జీవితములో నీవు వాగ్దానము చేసిన విధముగా వచ్చినందులకై వందనాలు. ఆమెన్.

నీవు ఈ ప్రార్థనను హృదయపూర్వకముగాను, విశ్వాసముతోను ప్రార్థించినట్లయితే, దేవుని కుటుంబములోనికి స్వాగతం! నీవు ఎప్పుడైతే, పశ్చాత్తాపముతోను, విశ్వాసముతోను ఆయనను నీ జీవితములోనికి ఆహ్వానిస్తావో అప్పుడు క్రీస్తు వాగ్దానము చేసిన రీతిగా ఆయన నీ జీవితములోనికి వస్తాడు.

*ఆ సాక్ష్యమేమనగా - దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే (1 యోహా 5:11,12).*

# 2. శిష్యరికము

*మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంత దినము వరకును మహిమ కలుగును గాక. ఆమెన్.*

అభినందనలు! నీ జీవితములో అతి ప్రాముఖ్యమైన తీర్మానము తీసుకున్నావు. దేవునితో మంచి సంబంధమును కలిగియుండుటకంటే ప్రాముఖ్యమైనది మరి ఏదియును లేదు. క్రీస్తుకు మీ జీవితములను సమర్పించుట అనగా, బైబిలునందు

**తిరిగి జన్మించుట (1 పేతు 1:23)**
**రక్షించబడుట (రోమా 10:13)**
**విమోచించబడుట (1 పేతు 1:18, 19)**

అపనమ్మకము కలిగినప్పుడు, నిశ్చయతను కలిగియుండుటకు ప్రయత్నించు, గుర్తుంచుకో...

1. రక్షణ నీవు సాధించిన విజయము కాదు. క్రీస్తు అనుగ్రహించినది. సిలువలో యేసు సమాప్తమైనది అని చెప్పెను (యోహా 19:30). ఆయన రక్తము ద్వారా నీ రక్షణ కొరకైన వెల సంపూర్తిగా చెల్లించబడినది.

2. నీవు దేవుని యొక్క వాగ్దానములయందు విశ్వాసముంచాలి. క్రీస్తునందు విశ్వాసముంచిన వారికి బైబిలు గ్రంథములో అనేకమైన మంచి వాగ్దానములు కలవు (తీతు 1:2; యోహా 5:24; యోహాను 10:9, 28, 29; హెబ్రీ 13:5).

3. నీ భావాలు /అనుభూతులను నమ్మకు. నీభావాలు నీకున్న నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను నిర్ణయించవు. నీ విశ్వాసము, యేసు నీ కొరకు మరణించి తిరిగి లేచెను అనే స్థిరమైన పునాదిమీద కట్టబడినది. నీకు సందేహము కలిగినప్పుడు, నీ సందేహాలనే సందేహించు

గానీ, దేవుని వాగ్దానములందు మాత్రము నమ్మకముంచుము. నీవు అభివృద్ధిలో కొనసాగులాగున యేసునీకు సహాయము చేయును. నీవు ఆయన యందు విశ్వాసం ఉంచినట్లయితే, ఆయన నీతో కలిసి పనిచేస్తూనిన్ను ఆయన స్వరూపములోనికి, ఆయన వలే మార్చును. మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢీగా నమ్ముచున్నాను (ఫిలిప్పీ. 1:6)

ఇప్పుడు మీరు ఆయనవారు, యేసుతో కలిసినడచుటకు ఎదుగుటలో సహాయపడుటకు స్పష్టంగా కొన్ని మెట్లు కలవు.

## 1. బహిరంగంగా యేసుక్రీస్తునందు నీకు గల విశ్వాసమును ఒప్పుకొనుము

సాధారణంగా జీవితములో జరిగే ప్రాముఖ్యమైన నిర్ణయములను బహిరంగంగా ప్రకటిస్తాము. క్రీస్తు తన్ను అనుసరించమని పిలిచిన ప్రతిసారి ఆయన బహిరంగంగానే పిలిచేవాడు. యేసుకు విధేయత కలిగి ఉంటానని ప్రకటించుట ద్వారా నీవు ఆయనను ప్రభువుగా నీ జీవితంలో అంగీకరించుటకు సిగ్గుపడుటలేదని నీవు ప్రపంచానికి తెలియజేయుచున్నవు.

*యేసుచెప్పెను, మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేను వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడునన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేను ఎరుగనందును (మత్తి 10:32-33).*

## 2. బాప్తిస్మము నందు క్రీస్తును అనుసరించుట.

నీవుతీసుకొను బాప్తిస్మము బహిరంగంగా నీ విశ్వాసమును తెలియజేస్తుంది. నీవు నీ పాత జీవిత విధానము పట్ల చనిపోయి క్రీస్తునందు నూతన జీవితములో నడచునట్లుగా తిరిగి లేచినట్లు ఇది తెలియజేస్తుంది.

నీ గృహస్తులకు, నీ స్నేహితులకు క్రీస్తునందు నీ విశ్వాసమును తెలియజేయుటకు బాప్తీస్మము తీసుకొనుట ఒక మంచి సదవకాశము.

కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగేమనమును నూతన జీవము పొందిన వారమై నడచుకొనునట్లు, మనము బాప్తీస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడా పాతిపెట్టబడితిమి.

## 3. నిన్ను స్వాధీన పరచుమని, నింపుమని పరిశుద్ధాత్మను వేడుకొనుము

పరిశుద్ధాత్ముడు ఆదరణకర్త, యేసు పరిశుద్ధాత్మను ఆయన శిష్యులకు వాగ్దానముగా అనుగ్రహించెను. క్రైస్తవులముగా ఉన్నట్లైతే పరిశుద్ధాత్ముడు మనలో నివశిస్తాడు, అంతేగాక, దేవునికి ఇష్టమైన రీతిలో జీవించుటకు మనకు శక్తిని అనుగ్రహిస్తాడు. విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మ ఫలము, బహుమతి, శక్తి మనకు అనుగ్రహించబడతాయి.

*మధ్యముతో మత్తులై యుండకుడి. దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మపూర్ణులైయుండుడి (ఎఫెస్సీ 5:18).*

**4. ప్రతివిధమైన పాపమునుండి తొలగిపోవుడి.**

మనలో నివసించుచున్న దేవుని ఆత్మశక్తిని బట్టి మనము పరిశుద్ధ జీవితమును జీవించగలము. దేవునిని అగౌరపరిచే ప్రతి విధములైన మాటలు, జీవిత విధానాలు, క్రియలను గురించి, దేవుడు మనకు తెలియజేసిన తక్షణమే మన పాపములను అంగీకరించి సంపూర్ణముగా పశ్చాత్తాపము పొందాలి. మనము ఆయన వెలుగులో నడచినట్లైతే, క్రీస్తునందు మన సహవాసము దినదినము అభివృద్ధిచెంది ఆయనతో సదాకాలము ఉండగలము.

*మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును! నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును (1యోహా 1:9).*

**5. క్రీస్తు ప్రధాన కేంద్రముగా ఉన్న సంఘముతో అంటుకట్టబడి యుండాలి.**

క్రైస్తవ ఎదుగుదలకు ఇతరక్రైస్తవ విశ్వాసులలో సహవాసము కలిగి యుండుట చాలా ప్రాముఖ్యమైనది. సహవాసములోను, సహవాస ఆరాధనలోను మనము విశ్వాసమునందు బలము పొందుట మాత్రమేగాక, ఇతరులను కూడ బలపరచవచ్చు. క్రీస్తును ఘనపరచే సంఘము నందు నమ్మకముగా ఉన్న యెడల, సంఘములో పరిచర్య చేయుటకు క్రీస్తుకు, క్రీస్తుప్రజలకు పరిచర్య చేయు భాగ్యము కలుగుతుంది.

*కొందరు మానుకొనుచున్నట్లుగా, సమాజముగా కూడుటమానక, ఒకనినొకడు హెచ్చరించుకొనుచూ, ఆదినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా అలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని, ఆలోచింతము (హెబ్రీ 10:24-25).*

**6. ప్రజలకు పరిచర్యచేయుట ద్వారా క్రీస్తు పరిచర్యచేయుట:**

యేసు అనుచరులముగా మనము ఇతరులకు సేవచేయుటకు జీవించుచున్నాము. మన అవసరములయందు దృష్టినిలుపుటకు బదులు, మన గురి క్రీస్తు మీదను క్రీస్తు ప్రజలమీదను నిలుపుట మంచిది. నీవు దేవునికొరకును, ప్రజలకొరకును అర్పించుకొనుట ద్వారా, నీవు అభివృద్ధిపొందుచున్న సేవకుడవైన నాయకుడవుగా ఉండగలవు.

**7. బైబిలు గ్రంథము ద్వారా దేవునివైపు చూడు.**

దేవుని వాక్యమైన బైబిలు చదువకుండ, దానిమీద ధ్యానము చేయకుండా, ఒక్క దినమైన దాటిపోకుండా చూడు. బైబిలు నీ కొరకై వ్రాయబడిన దేవుని ప్రేమలేఖ. బైబిలు గ్రంథమందలి ప్రతిపుట ద్వారా దేవుడు నీతో మాట్లాడుచూ, మార్గదర్శిగా ఉంటు, హెచ్చరిస్తు, సరిచేస్తు, ఆయన నీయెడల తన ప్రేమను వ్యక్తంచేస్తున్నాడు. నీ పరిసరాలను చూడు. నీవు చూసేవన్నీ

క్షీణించి పోతున్నవి కాని దేవుని వాక్యము క్షీణించుట లేదు. దేవుని వాక్యము చిరకాలము జీవించేది (యెషయా 40:8).

*నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునైయున్నది (కీర్త 119:105).*

**8. నీ ప్రార్థనా జీవితమును అభివృద్ధిచేసుకోవాలి.**

దేవునితో సంభాషించుటకంటే అధికమైన ఆధిక్యత ఈ భూమిమీద ఏదియును లేదు. క్రీస్తురక్తము కారణంగా, మనము దేవునితో ముఖాముఖి సంబంధము ప్రతి స్థలములోను, అన్ని వేళలా కలిగియున్నాము. నీవు యేసు నేర్పించిన ప్రార్థన (మత్త 9:6-13) తో నీ నూతన దినమును ప్రారంభించు. నీవు ప్రార్థన చేయునప్పుడు దేవుడు జవాబు ఇస్తాడని విశ్వసించుము. నీవు నీ ప్రార్థనలద్వారా ప్రపంచమునే మార్చగలవు.

*నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తర మిచ్చెదను, నీవు గ్రహింపలేని సంగతులను, గూఢమైన సంగతులను నీకు తెలియజేతును (యిర్మీ 33:3).*

**9. ఇతరులను క్రీస్తుకు పరిచయము చేయుట**

క్రీస్తుకు రాయబారులముగా ఉండుట ఎంత గౌరవప్రదమైనది! లోకంలోని లక్షలాది ప్రజలు దేవునిని తెలుసుకొనుటకు ఆశక్తికలిగి ఆకలిగా ఉన్నారు. ఎవరైన ఆయన మార్గమును చూపినట్లైతే ఆయనను అంగీకరించుటకు సిద్ధముగా ఉన్నారు. క్రీస్తు యెడల నీ ప్రేమను, ఆయన యందు ఉన్న నీ విశ్వాసమును పంచుకోవడానికి తగిన అవకాశము కొరకు ఎదురు చూడుము. ఇతరులను క్రీస్తుకు పరిచయము చేయుటలో ఎంతో ఆనందము ఉంది.

*అపో. 1:8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు, గనుక మీరు యెరూషలేములోను, యూదయ, సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.*

**10. దేవుని వాగ్దానములయందు నమ్మిక యుంచుము.**

విశ్వాసముద్వారా మనము జీవిస్తూ ఆయన మాటయందు నమ్మిక ఉంచినట్లయితే దేవుడు సంతోషిస్తాడు దేవుడు ఆయన సన్నిధిని మనమధ్య ఉంచుతానని వాగ్దానం చేసాడు (హెబ్రీ 13:5), వాగ్దానము యొక్క ఉద్దేశ్యము (రోమా 8:28, 29) సమస్తము అనుగ్రహిస్తాననే వాగ్దానము (ఫిలిప్పీ 4:19) ఆయన శక్తిని అనుగ్రహిస్తాననే వాగ్దానము (1 కొరి 10:13).

వెలిచూపు వలనగాక, విశ్వాసము వలననే నడచు కొనుచున్నాము (2 కొరి. 5:6).

# 3. వ్యక్తిత్వ శీలము

*దావీదు యథార్థ హృదయుడై వారిని పాలించెను, కార్యముల యందు నేర్పరియై వారిని నడిపించెను (కీర్తన 78:72).*

సేవకులైన నాయకులముగా మనము ఒక ప్రార్థన చేయగలిగినట్లైతే, దేవుడు ఫలబరితమైన, దేవుని మహిమార్థమైన మంచి సేవను క్రీస్తువచ్చు పర్యంతము, దేవుడు మనకు ఇస్తాడని మనవిచేస్తున్నాను. క్రీస్తు సేవలో నిలబడ గలిగేటట్లుగా, శక్తివంతమైన ఫలబరితమైన జీవితమును జీవించుటకు అనువగు లక్షణములను అలవరచుకొనుటకు తగిన విధానములను బైబిలు బోధించుచున్నది. అంతేగాక, ఈ లక్షణము క్రీస్తు ప్రేమనుండి మనలను పడనీయదు అనే నిశ్చయతను కూడా కలిగించుచున్నది (2 పేతు 1:8-11). దేవుడు దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని, (2 పేతు 1:3) మనకు అనుగ్రహించెను. నిన్ను మార్చులాగున నీవు పరిశుద్ధాత్మమీద ఆధారపడుము. ప్రతీదినము ఈలక్షణాలు అభ్యసించుట ద్వారా పరిశుద్ధాత్మునికి సహకరించుము.

## 1. విశ్వాసము

*మీ విశ్వాసమునందు.... (2 పేతు 1:5).*

విశ్వాసము శీలమునకు ఆధారము, ఎందుచేతననగా విశ్వాసము అనగా కేవలము దేవుని వాగ్దానములయందును, దేవునియందును నమ్మకముంచడము. అపనమ్మకము అవిశ్వాస విధానాలు నీ మనసులో అభివృద్ధిచెందకుండా జాగ్రత్తపడుము.

## 2. సద్గుణము

*మీ విశ్వాసము నందు సద్గుణము (2 పేతు 1:5).*

అనగా నైతిక ఔన్నత్యము. అపకీర్తిని అధికమించుట మరియు ధనము దుర్వినియోగము, కామకోరికలు, శక్తి దుర్వినియోగము మొదలగు అభియోగములు రాకుండా చూచుకొనుట. ఏ విధమైన దయ చూపకుండా పాపమును విడచిపెట్టు, యేసు యెడల ఏక హృదయములో ధ్యానము చేయుట అభ్యసించుము. నిజాయితీగలవ్యక్తి పరిపూర్ణమైన వ్యక్తిత్వము కలవాడు. అతనిలో బాహ్యంగా కన్పించే వ్యక్తిత్వమునకును అంతర్గతముగా కన్పించే వ్యక్తిత్వమునకును తేడా ఉండదు.

## 3. జ్ఞానము

*సద్గుణమునందు జ్ఞానము (2 పేతు 1:5).*

యేసు చెప్పినదేమనగా మనము మన పూర్ణమైన మనస్సుతో దేవుని ప్రేమించాలి (మత్త 22:37). దేవుడు, మనము శరీరములోను, మనస్సులోను, ఆత్మలోను ఎదుగవలెనని కోరుచున్నాడు. ఎల్లప్పుడు చదువుచూ, ప్రశ్నలు అడుగుచు, జ్ఞానము కొరకును తెలివి కొరకును దాహముగొని యుండుము.

## 4. ఆశానిగ్రహము

*జ్ఞానమునందు ఆశానిగ్రహము (2 పేతు 1:6).*

ఈ దినాలలో చాలా మంది, కోపము మీదను, ఆగ్రహము మీదను విజయము సాధించారు. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మనము మన ఉద్రేకాలను, పనులను మన స్వాధీనములో ఉంచుకొనగలము, అలాగునమనము మనలను పాడుచేసే ఆలోచనలనుండి పనులనుండి విడుదల పొందగలము. అదేవిధముగా మన కోరికలన్నీయు పరిశుద్ధాత్ముని స్వాధీనములోనికి తీసుకునిరావాలి. నిజమైన సాత్వీకము అనగా స్వాధీనపరచుకొనగలిగిన శక్తి. ఇది క్రీస్తునందు పరిపూర్ణముగా కనుపరచబడియున్నది.

## 5. సహనము

*ఆశానిగ్రహమునందు సహనము (2 పేతురు 1:6).*

చాలాసార్లు మనము ఊరకనే నిరుత్సాహపడుచు ఉంటాము. నీ పరిస్థితులు ఎంత కష్టముగా ఉన్నప్పటికిని, నీ విశ్వాసము ఎప్పటికిని ఏ పరిస్థితులలోను కోల్పోకూడదు. పందెములో గెలవాలి అంటే, నీవు పందేములో నిలవగలగాలి. అందుచేత ఇంతగొప్ప సాక్షిసమూహము మేగమువలె మనలను ఆవరించి యున్నందున మనము కూడా ప్రతిభారమును సులువుగా చిక్కులబెట్టు పాపము విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము (హెబ్రీ 12:1,2).

## 6. భక్తి

*సహనము నందు భక్తి. (2 పేతు 1:6).*

భక్తిగానుండుట స్వనీతి పరత్వము కాదు. నిజానికి ఇది వ్యతిరేకమైన భావము. భక్తి అనగా పరిశీలాత్మకశక్తిని పొందుకొనుట ద్వారా దైవిక జీవితము (దేవుని యొక్క జీవితము) మనలో అభ్యసించుట. అది మార్చబడిన జీవితానుభవము – మనకు కలిగియున్నవన్నియు క్రీస్తులోనికి మార్చబడుట. ఆయనకు విధేయత చూపుచున్నప్పుడు మనము నిజముగా ఆయన సారూప్యములోనికి మార్చబడుదుము (రోమా 8:29).

## 7. సహోదర ప్రేమ

*భక్తియందు సహోదరప్రేమ (2 పేతురు 1:7).*

ప్రజలు ఆశక్తిగా మనయొద్దనుండి ఎదురుచూచే లక్షణము మనముకలిగి యుండాలని దేవుడు పిలుస్తున్నాడు. అదేమనగా దయ. దేవుని దృష్టిలో, నీ దయగల స్పర్శ కొరకు, నీ ప్రోత్సాహకరమైన మాటకొరకు అవసరతలో ఉన్న నీ స్నేహితుల కొరకు నీవు చేసే ప్రార్థనలకొరకు దేవుడు ఎదురు చూస్తున్నాడు. ఇవి ఈ దినాలలో నీవు చేయదగు సాధారణమైనవి, చిన్నవియునైన ప్రాముఖ్యమైన పనులు. ఈ లోకంలో పోటీ కొరకైనా నీవు దీనిని విడిచి పెట్టకూడదు. నీ ఈ దయ ప్రత్యేకత కలిగి ఉంటుంది.

8. ప్రేమ

*సహోదర ప్రేమయందు ప్రేమ* ***(2 పేతురు 1:7).***

మనం చేసే అన్ని పనుల వెనుక ప్రోత్సాహకరమైన శక్తి ఏదనగా ప్రేమ. ఇది క్రైస్తవ లక్షణాలలోకెల్లా శ్రేష్ఠమైనది. దేవునియందు విశ్వాసముంచు మనలో దేవుడు అభివృద్ధి చెందించుచున్న పరిశుద్ధాత్మ ఫలములలో ఒక భాగము మనలో ఉన్న క్రీస్తుప్రేమ. మనకు అనుగ్రహింప బడియున్న పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయాలలో క్రుమ్మరింపబడి యున్నది (రోమా 5:5).

నీవు ఎక్కడ ఉన్నప్పటికిని ఇప్పుడే, ఒక్కక్షణం నిలబడి ఈ ఎనిమిది లక్షణాలు నీ జీవితంలో అభ్యసించుటకు ఒక తీర్మానము తీసుకో. పరిశుద్ధాత్మునికి విధేయత చూపించు. ఆయననీలో పరిశుద్ధాత్మ ఫలములను ఫలింపజేయులాగున అనుమతించు. సేవకులైన - నాయకులు అందరూ వ్యక్తిత్వశీలములో పరిపక్వతచెందాలి.

*సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక! మీ ఆత్మయు, జీవమును, శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడునుగాక. మిమ్మును పిలుచువాడు నమ్మకమైన వాడు గనుక ఆలాగున చేయును* ***(1థెస్స 5:23,24).***

# 4. తీర్మానము

*...నేడు మీరు కోరుకొనుడి, మీ రెవరిని సేవింపకోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము* ***(యెహోషువా 24:15).***

జింబాంబ్వేలో క్రీస్తునందు ఉంచిన విశ్వాసము కొరకు, చావకొట్టబడిన ఒక పాస్టరుగారి ప్రక్కన ఈ క్రింద వ్రాయబడిన విషయములు దొరికినవి. అవి యేవనగా..

నేను సిగ్గుపడని సహవాసములో భాగస్వామిని. నాకు పరిశుద్ధాత్మ శక్తి ఉంది. మరణము దూరపరచబడియున్నది. నేను జీవములోనికి దాటియున్నాను. నేను తీసుకొన్న తీర్మానమేదనగా నేను ఆయన శిష్యుడను. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినను నే వెనుదిరుగను.

నేను గతమునుండి విమోచించబడి, వర్తమానములో బ్రతుకుచున్నాను. నా భవిష్యత్తుకూడా బద్రపరచబడి యున్నది. చిన్న చిన్న ప్రణాళికలు, వ్యర్థమైన రోధన పాట, నిస్సారమైన కలలు నిరుత్సాహమైన దర్శనము, ఇహలోక సంబంధమైనమాటలు, చవకబారు దాతృత్వము, చిన్న గురికలిగి, కనుచూపుమేర నడిచాను, నా పనులు కడముట్టించితిని.

ఇతరులను మించిన సంపద, హోదా, ఉద్యోగ అభివృద్ధి, హర్షధ్వనులు, ఖ్యాతి నాకు అవసరం లేదు. నేను ఖచ్చితంగాను, మొదటిగాను, పైవాడిగాను, గుర్తించ తగినవానిగాను,

పొగడతగినవానిగాను, ఘనపరచబడువానిగాను, బహుమానము పొందతగిన వానిగాను నేను ఉండనవసరములేదు. ఇప్పుడు నేను విశ్వాసము ద్వారా జీవించుచు, ఆయన సన్నిధి మీద ఆధారపడి, సాత్వికముతో నడచు కొనుచు, ప్రార్థనాశక్తిచేత పైకి ఎత్తబడి, పనిచేయుచున్నాను.

నా ముఖము నిశ్చలముగానున్నది, నానడక త్వరితమైనది, నా గురి పరలోకము, నాదారి ఇరుకు, నా మార్గము కఠినము, నా మార్గదర్శి నమ్మదగినవాడు, నేను చేయవలసిన పని స్పష్టముగా నాముందు ఉన్నది. నేను కొనబడను, పరిస్థితులతో సర్దుకుపోను, నేను పెడత్రోవను పడను, ప్రలోబపెట్టబడను, వెనుతిరుగను, పంచించబడను లేదా నిర్లక్ష్యము చెందను. త్యాగము చేయుటలో నేను వెనుకాడను, విరోధి యెదుట నేను సందేహించను, శత్రువు బల్ల యొద్ద వ్యాజ్యమాడను, ఖ్యాతి అనే కొలనులో వెదుకలాడను సామాన్య సామర్థ్యతతో దిగ్భ్రమ కలిగినవాడనై డొంకతిరుగుడు ప్రయాణము చేయను.

నేను విడిచిపెట్టను, మూసివేయను, నేను నిలబడేవరకు నేను కొనసాగిస్తూనే ఉంటాను, క్రీస్తుకొరకు దాచిపెడుతు, ప్రార్థిస్తూ, ప్రసంగిస్తూ ఉంటాను. నేను యేసు యొక్క శిష్యుడను. ఆయన తిరిగివచ్చు పర్యంతము పనిలో కొనసాగుతూనే ఉంటాను, విడిచిపెట్టేవరకు, ఇస్తు, అందరుతెలుసు కొనేవరకు ప్రసంగిస్తూ, ఆయన నా పనిని ఆపేవరకు పనిచేస్తూనే ఉంటాను. ఆయన తన సొంత వారి కొరకు వచ్చినప్పుడు, నన్ను గుర్తించుట ఆయనకు ఏమంత కష్టమైన సమస్యకాదు. ఎందుకనగా నా ఉద్దేశ్యాల జండా విపులముగా కన్పిస్తుంది.

# 5. పిలుపు

*గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలు పడకమునుపే నిన్ను ప్రతిష్ఠించితిని. జనములకు ప్రవక్తగా నియమించితిని (యిర్మియా 1:5).*

దేవుడు తనకు రాయబారిగా ఉండమని యిర్మియాను పిలచినప్పుడు, అతను సందేహించాడు, దానికి తగినవాడనుకాను, అసమర్థుడనని బయపడ్డాడు. తన దగ్గర వక్తగా మాట్లడగలిగే లక్షణాలు లేవని యిర్మియా అనుకొన్నాడు. *అయ్యో ప్రభువగు యెహోవా, చిత్తగించుము నేను బాలుడనే; మాటలాడుటకు నాకు శక్తి చాలదని అన్నాడు (యిర్మియా 1:6).*

తక్షణమే దేవుడు ఆ యౌవనస్తుని ఆలోచనలను సరిచేసాడు. నేను *బాలుడననవద్దు; నేను నిన్ను పంపువారందరియొద్దకు నీవు పోవలెను, నీకాజ్ఞాపించిన సంగతులన్నియు చెప్పవలెను (యిర్మియా 1:7).*

దేవుడు తన సందేశాన్ని సకలప్రజలకు ప్రకటించుటకు ఇంకనూ ఈ దినాలలోను ప్రవక్తలను పిలచుచున్నాడు. బహుశా యిర్మియా వలె, నీవు కూడా దేవుడు నిన్ను పిలుస్తున్నాడని గుర్తించి ఉంటావు. అయితే నీ దగ్గర దానికి తగిన యోగ్యతలు లేవని తలస్తు ఉండవచ్చు. దేవుడు నీ ఆలోచనలను మారుస్తాడు! ఇటువంటిసమయములో దేవుడు నిన్ను ఆయన రాజ్యములోనికి

పిలుస్తున్నాడు (ఎస్తేరు 4:14 చూడుము). మన ప్రతి అవసరతను దేవునియొక్క కృప, ప్రోత్సాహము తీర్చగలదు.

ఈ క్రింది 5 అంశాలు, యిర్మియాకు వచ్చిన "దేవుని పిలుపు " ఆదారములో సిద్ధముచేసినవి. ఇవి ఎందుకు సిద్ధము చేయబడినవనగా, నీవు అసమర్ధుడవుకావు, యోగ్యుడవేనని ప్రోత్సాహించుటకును, ఈ తరమువారికి దేవుని సందేశాన్ని పంచుటకు నీవు పిలువబడ్డావని తెలియజేయుటకును ఇవి వ్రాయబడినవి. వ్రాయబడిన ప్రతీ విశ్వాసప్రమాణము దేవుని శక్తి మీద నమ్మకమును పెంపొందించు లాగున రూపొందించబడినది. ప్రతీ విశ్వాస ప్రమాణమును ప్రార్ధనా పూర్వకముగా చదువుము. ధైర్యముగాను బిగ్గరగాను, ఎలుగెత్తి ప్రకటించుము. నీలోతైన హృదయములో నాటుకుపోయి నీకు విశ్వాసము కలుగువరకు వాటిని వల్లించుము. తరువాత ఈ తరమువారికి యేసుక్రీస్తు ముద్రవేయులాగున ధైర్యముతో అడుగు ముందుకు వేయుము.

***మొదటి విశ్వాస ప్రకటన :*** *నేను దేవుని రాజ్యము కొరకు ఘనతను తెచ్చేవ్యక్తిని. అందుచేత నేను రాయబారివలె ప్రవర్తించెదను.*

తరువాత మరి ఎన్నడును నేను బాలుడను అనవద్దు వేరొక విధంగా చెప్పాలంటే నేను ప్రాధాన్యత లేనివాడను, గుర్తింపులేని వాడనని ఎప్పుడు అనుకోవద్దు. నీవు దేవుని రాజ్యమును కట్టుటకును, సువార్త వ్యాప్తికిని చాలా ప్రాముఖ్యమైనవాడవు.

ఈతరములో కొన్ని సంఘటనలు జరగాలని దేవుడు ఇష్టపడుచున్నాడు. ఆయనశక్తి ద్వారా వాటిని నీవే జరిగించాలని ఆయన నిన్ను ఎన్నుకున్నడు. ఈ భూమిమీద క్రీస్తుశక్తికి నీవు ప్రతీక. గనుక దేవుని రాజ్యము కొరకు నీ ప్రాధాన్యతను తక్కువగా పరిగణించవద్దు.

బైబిలు తెలియజేయునదేమనగా మనము క్రీస్తుకు రాయబారులము (2 కొరి 5:20). రాయబారులముగా మనము పరలోకపు ఆశీర్వాదములను, దేవుని రాజ్యపు అధికారమును అమలు చేయాలి. ఎందుచేతననగా మనము రాయబారులము. మన పిలుపునకు తగినట్టుగా యోగ్యమైనవారిగా జీవించాలి.

దేవునికి ఆయన ఉద్దేశ్యాల యెడల నీవు చాలా విలువైనవాడవు. ఎందుచేతననగా నీవు దేవుని స్వరూపములో నిర్మించబడినవాడవు, నీ విమోచన కొరకు క్రీస్తు గొప్ప వెలను చెల్లించాడు, ఇంకనూ దేవుడు కొంతపనిని నీ ద్వారా జరిగించాలని కోరుచున్నాడు. అది నీవు మాత్రమే చేయగలవు.

***రెండవ విశ్వాస ప్రకటన :*** *దేవుని వాక్యము నా నోటిలో ఉన్నది అందుచేత నేను ధైర్యముగా మాట్లాడుదును.*

అప్పుడు యెహోవా చేయిచాచి నా నోరు ముట్టి యీలాగు సెలవిచ్చెను. ఇదిగో నేను నీ నోట నా

మాటలు ఉంచియున్నాను (యిర్మియా 1:9). నిన్ను ఆయన వర్తమానికునిగా దేవుడు పిలచియున్నాడు, అయితే ఇప్పుడు ఆయన నీ నోటిలో ఆయన మాటలు ఉంచియున్నాడు. నీవు ఆయన సందేశమును భయపడకుండా సందేహించకుండా, క్షమాపణమాదిరిగా కాకుండా ప్రకటించాలి. వాక్యమును ప్రకటించువారికి బైబిలు తెలియజేయునదేమనగా ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను (1పేతు 4:11). దేవుని వాక్యమును బోధించున్నప్పుడు, దేవుడు పని చేస్తాడని ఖచ్చితముగా ఊహించాలి. ఆయన వాక్యము తన పనిని చేయును. నా మాట అగ్నివంటిదికాదా? బండను బద్దలు చేయుసుత్తివంటిది కాదా? (యిర్మియా 23:29).

నీవు సేవలో శక్తి వంతముగా పనిచేయాలంటే, నీవు సువార్త శక్తిని పూర్తిగా నమ్మాలి. యేసు నామములోని శక్తిని, యేసురక్తములోని శక్తిని, పరిశుద్ధాత్మని శక్తిని దేవుని వాక్యములోని శక్తిని పూర్తిగా నమ్మాలి.

దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలపంపులను ఆలోచనలను శోధించుచున్నది (హెబ్రీ 4:12).

***మూడవ విశ్వాస ప్రకటన :*** *దేవుని యొక్కపని నాపని అందుచేత నేను ఒక నిపుణత కలిగిన పనివానిని.*

దేవుడు యిర్మియాతో చెప్పినదేమనగా, నీవులేచి నా ప్రవక్తగా నీ పనిని ప్రారంభించు. ఇదినీవులేచి దేవుని పనిలో నిమగ్నమయ్యే సమయము. సమయము విలువైన ఆస్థి. కీర్తనా కారుడు ఈ విధంగా ప్రార్థిస్తున్నాడు మాకు జ్ఞానహృదయము కలుగునట్లుగా చేయుము. మాదినములు లెక్కించుటకు మాకు నేర్పుము (కీర్త 90:12). దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలెకాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి (ఎఫెసీ 5:15,16) అని బైబిలు తెలియజేయుచున్నది.

***నాల్గవ విశ్వాస ప్రకటన :*** *దైవశక్తి మూలక జ్ఞానోదయము నా యోగ్యతయైయున్నది. అందుచేత నేను ప్రార్థించుదును. దేవుడు యిర్మియాను అడిగినది ఏమనగా, నీవు ఏమి చూచుచున్నావు?*

ఈ దినము కూడా దేవుడు నిన్ను అదేప్రశ్న అడుగుచున్నాడు నీ దర్శనము ఏమిటి? దేవునినుండి నీకు బయలుపరచబడినది ఏమిటి? దైవశక్తిమూలకమైన జ్ఞానము అనేది ఒక వాక్యము, అదియే నీవు ప్రజలకు అందించాలని దేవుడు కోరుచున్నాడు. ఈ విధమైన మర్మములు బయలు పరచబడుట దేవుని సన్నిధిలోనే జరుగును. అందుచేత ప్రార్థన చాలా ప్రాముఖ్యమైనది.

గొప్ప చదువు చదువుటకు అందరికి అనుకూలముగా ఉండక పోవచ్చును. కాని, దైవ దర్శన మర్మములు, ప్రార్థించు వారందరికిని దగ్గరలోనే ఉన్నవి. చాలా అంశములు నీ సేవా జీవితములో విజయానికి కారణం కావచ్చును. కాని అతి గొప్పదైన యోగ్యత నీ విజయానికి మూలము

ఏమనగా, నీవు దేవుని యొద్దనుండి వినుట మరియు, నీవు విన్నదానికి ధైర్యముగా విధేయతచూపుట.

*ఐదవ విశ్వాస ప్రకటన: పంటకోయుదునని నేను విత్తనము విత్తుట. అందుచేత నేను విశ్వాసమునందు విత్తనములు చల్లాలి.*

ప్రతిరోజు దేవునికి ఇచ్చుటకును, ప్రజలకు ఇచ్చుటకును ఏదో ఒక మార్గమును కనిపెట్టుము. నీ సమయమును వెదజల్లుము. నీ ప్రేమను వెదజల్లుము. ప్రోత్సహించు ఒక మాటను వెదజల్లుము లేదా ఒక గంట ప్రార్థించుటలో గడుపుము. దేవుని వాక్యమనే మంచి విత్తనమును విత్తుము. అంతేగాక నీ ధనమును కూడా వెదజల్లాలి, మరియు నిన్ను నీవే విశ్వాసమునందు వెదజల్లు కొనుము. ఇప్పుడే నిన్ను నీవు అర్పించుకొనుము.

# 6. నాయకత్వము

*యేసు తన యొద్దకు వారిని పిలిచి – అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను (మత్త 20:25-28).*

యెహోషువా మొదటి అయిదు అధ్యాయములు శక్తివంతమైన ఆత్మీయ నాయకత్వమునకై పది ముఖ్యమైన మూల సూత్రములను ఇచ్చుచున్నది.

**1. గతములో జీవించకు**

నాసేవకుడైన మోషే మృతినొందెను (యెహో 1:2) సేవలో ఇది నూతన దినము. దీనికి క్రొత్త విధానాలు అవసరమైయున్నవి. దేవుని వాక్యములో మార్పులేదు కాని మన కార్యాచరణవిధానాలు తరచుగా మారుతూ ఉంటాయి. నాయకులు గతములో జీవించరు; వారు వర్తమానములోను, భవిష్యత్తులోను జీవించెదరు.

**2. వారసత్వము ద్వారా వచ్చిన పిత్రార్జితమును విడిచిపెట్టుము**

మీరు అడుగుపెట్టు ప్రతిస్థలమును మీకిచ్చుదును (యెహోషువా 1:3). ప్రతిక్రైస్తవునికి క్రీస్తుకొరకైన కల్పనా జగత్తు ఉంటుంది, కాని నీ పరిధిలోని కార్యరూపందాల్చేశక్తి యొక్క ప్రభావము నీవు ఊహించినదానికంటే గొప్పది. నీకున్న విశ్వాసపు పిత్రార్జితములో ఒక మూలనస్థిరపడిపోకు; దేవుడు నీకనుగ్రహించిన దానిని బట్టి నీ సరిహద్దులను విస్తరింప జేయుము.

**3. విరోధపరిస్థితులలో నీవు ధైర్యముగా నిలబడాలి.**

నీవు బ్రతుకు దినములన్నిటను ఏమనుష్యుడును నీ యెదుట నిలువలేక యుండును. (యెహో 1:5). నాయకుడవగానీవు అవరోధాలను ఎదుర్కొనవలసి ఉంటుంది. అయితే నీవు దేవుడేనీకు విజయమును ఇస్తాడని గుర్తించి ధైర్యముగా ఉండాలి.

**4. దేవుని సన్నిధానము నీతో ఉందనే నిశ్చయత కలిగి యుండుము.**

నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడైయుందును (యెహోషువా 1:5). నీవు ఎక్కడ ఉన్నప్పటికీ, ఏమి చేస్తు ఉన్నప్పటికి, దేవుడు నీతో ఉన్నాడు! దేవుడు నీతో ఉన్నాడనియు నీకొరకు ఉన్నాడనియు ధైర్యముతో నీవు జీవించుము. దేవుని సన్నిధానము నీతో ఉండునట్లుగా దేవుని వాగ్ధానము పొందుకొనుము. ఇమ్మానుయేలు – దేవుడు మనకుతోడు!

**5. అన్ని సమయములలోను ధైర్యముగా ఉండుము**

నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము (యెహోషువా 1:6,7,9). నాయకత్వము కలిగియుండుటకు ధైర్యము కావాలి. నాయకుడవుగానీవు క్లిష్టమైన నిర్ణయములు తీసుకొనవలసి ఉంటుంది. నీ నిర్ణయములలో కొన్ని అందరూ హర్షించదగినవికాకపోవచ్చును. అటువంటి సవాలుతోకూడిన సమయములోను, క్లిష్టపరిస్థితుల మధ్య నీవు ధైర్యమును కనుపరచాలి. ఎందుచేతననగా దేవుడు నీవు వెళ్ళి ప్రతిస్థలములోను నీతో ఉంటాడు!

**6. దేవుని యొక్క వాక్యమునకు విధేయత కనుపరచుము**

ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్త పడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్ల జేసికొని చక్కగా ప్రవర్తించెదవు (యెహోషువా 1:8). విజయమునకు దేవుడు ఇచ్చిన సూత్రము – ఒప్పుకోలు, దేవుని వాక్యమైన బైబిలు గ్రంథమునకు విధేయత చూపుట, దాని మీద ధ్యానము చేయుటయునైయున్నది.

**7. గొప్ప విశ్వాసముతో అడుగు ముందుకు వెయ్యాలి**

ఆదినమున యెహోవా యెహోషువాను గొప్ప చేసెను (యెహోషువా 4:14). యెహోషువా తన పాదములను యొర్దాన నదిలో పెట్టుటకు ధైర్యము కనుపరచిన ఆదినమందే ధైర్యముగా అధికారమును తన చేతిలోనికి తీసుకొని ప్రజలకు వారి స్వాస్థ్యముదొరుకకుండా ఏది అడ్డుబండగా ఉందో దానిని అదిగమించుటకు ప్రజలను ప్రోత్సహించెను. అదేదినమందు దేవుడు యెహోషువాను ప్రజల యెదుట ఘనపరచెను. ఏ యొర్దాను మీకు దాటుటకు అసాధ్యముగా ఉన్నది? గొప్ప విశ్వాసముతో అడుగు ముందుకు వెయ్యాలి.

**8. నీ జీవితము దేవునిచేత ముద్ర పొందేలాగున ఉండాలి.**

నేడు నేను ఐగుప్తు అవమానము మీమీద నుండ కుండా దొలగించి వేసియున్నాను

(యెహోషువా 5:9) నిపుణత కలిగిన శస్త్ర చికిత్సకారునిగా పరిశుద్ధాత్ముడు, మనలో శక్తివంతమైన నాయకత్వమునకు అడ్డుగా ఉన్న లక్షణములనన్నిటిని పరిశుద్ధాత్ముడు నరికి వేయును. దేవుడు మన జీవితాలను అపారమైన జ్ఞానముతో ముద్రించాలని ఆశ పడుచున్నాడు. అప్పుడు, దేవునితో నిబంధన సంబంధం కలిగియున్న వారిని గుర్తించుటలో మనము పొరబడము. నీ వొక నిబంధన వ్యక్తిగా గుర్తించబడునట్లు పరిశుద్ధాత్మునిచే ముద్రించబడుము. ఈ ఆత్మీయ శస్త్ర చికిత్స బహుశా బాధాకరమైనదీ. కాని నీవు ఆత్మీయ యుద్ధభూమిలో ప్రభువును చూపించాలన్నా, ప్రభువుకు రాయబారిగా కనిపించాలన్నా నీవు మొదటిగా ఈ అనుభవములోనికి వెళ్ళాలి.

### 9. అభివృద్ధివైపునకు ఆలోచించుము.

అటుతరువాత ఇశ్రాయేలీయులకు మన్నా దొరకకపోయెను. ఆ సంవత్సరమున వారు కనాను దేశపు పంటను తినిరి. (యెహోషువా 5:12) మన్నా తగినంతగా సరిపోయేది. ఎప్పుడైతే ఇశ్రాయేలీయులు మన్నాను ఏరు కొన్నారో ఇక మిగిలేదికాదు. కేవలము వినియోగదారుడవు కాకుండా, అభివృద్ధిపొందించువాడవుగానీవు ఉండాలని దేవుడు కోరుచున్నాడు. పరిపక్వత చెందిన విశ్వాసిగా, నీవు గుర్తించ వలసినదేమనగా, భోజనసామాగ్రి, కేవలము పరలోకమునుండి ఇక కురవదు.

భోజన సామాగ్రి కొరకు, ప్రమాదస్థలములలోనైనప్పటికిని, దేవునితో కలసి, పొందుకొనుటకు ఎదురు చూడాలి. దేవునితో నిబంధన కలిగిన ప్రజలుగా, ఇతరులకు ఆశీర్వాదముగా నుండుటకే మనము ఆశీర్వదించబడ్డాము, భూమి మీదనున్న ప్రజలందరూ మనద్వారానే ఆశీర్వదించబడాలి (ఆది 12:1-3 చూడుము).

### 10. సైన్యాధిపతితో ఎప్పటికప్పుడు ముఖాముఖి భేటీ కలిగి యుండుము.

యెహోవా సైన్యాధిపతిగా నేను వచ్చియున్నాను (యెహోషువా 5:14). దేవునికొరకు ఒక భూభాగాన్ని ఆక్రమించుకొనేముందు మనసైన్యాధిపతియైన ఏసుక్రీస్తును ముఖాముఖిగా ఎదుర్కోవాలి. దేవుని యొక్క సైన్యములో ఒకే ఒక సైన్యాధిపతి ఉన్నాడు. దేవుడు నాయకులుగా ఉండుటకు మనలను పిలిచినప్పటికి, మనము ఆయన అడుగు జాడలనే అనుసరించుచున్నాము. అంతేగాక మనము ఆయన సంపూర్ణమైన అధికారము క్రింద ఉన్నాము.

యెహోషువా పరిశుద్ధస్థలము మీద నిలుచున్నానని గుర్తించిన తక్షణమే, సైన్యాధికారిని గౌరవించులాగున భక్తి భావమునకు చిహ్నముగా తనకాలి చెప్పులను తీసి వేసెను. మన సైన్యాధికారి యెడల మనకున్న భక్తిభావము మన జీవితాలను ఆనంద భరితముగా జేయునుగాక.

**6. ఏ : అడుగు / ప్రశ్నించు... వ్యక్తిగతప్రశ్నలు మరియు చిన్న చిన్న సంభాషణలు మాని వేసే విధానము.**

ఇవి నిరూపించబడిన ప్రశ్నలు. హెచ్చరికతో కూడిన ఒకమాట: ఎవరితోనైతే నీవు ఖచ్చితమైన సంబాషణ కలిగి ఉండాలని కోరుచున్నావో అటువంటి వ్యక్తితోని సంబాషణలో నీవు ఉపయోగించవలసిన ప్రశ్నలు. నీవు ఒక క్రొత్తవ్యక్తిని కలుసుకున్న వెంటనే బహుషా ఈ ప్రశ్నలు అడుగుట మరిచిపోవచ్చు.

గుర్తుంచు కొనవలసిన విషయములు :

ఈ క్రింది ప్రశ్నలు నీకు అనుకూలముగా ఉన్న ఏ క్రమములోనైననూ నీవు అడుగవచ్చును.

1. నీకు ఇష్టమైనపని, నీవు చేయగలిగినది చేయమని దేవుడు నిన్నడిగినప్పుడు, నీకు ఏ పనినైనా చేయగలననే నమ్మకము ఉంది. తగినంత సమయం ఉంది, ధనము, పనివారు, విద్య మొదలగునవి నీకు అవసరమైనవి అన్నీ ఉన్నాయి. కాని అటువంటి పరిస్థితిలో నీవు పనిప్రారంభించినప్పటికిని విఫలవౌతుంది అని నమ్మకం నీకు కలిగినపుడు నీవు ఏమిచేస్తావు?
2. ఈ దినము నీవు మోయలేనంత భారం నీ బుజాలమీద ఉందా? ఎటువంటి మార్పిడులు ఒత్తిడులు నీవు అనుభవిస్తున్నావు? ఈ దినము ఒక బరువు నీ మీద నుండి నేను దించినట్లైతే, నీకు ఎలా ఉంటుంది?
3. నీ విజయానికి అవసరమైన ఒక మూడు మూల సూత్రములను చెప్పగలవా?
4. ఏది నిన్ను ఎంతగానో ఆశ్చర్య పరచిన సంగతి? ఏది శ్రేష్టమైనదని నీవు తలస్తున్నావు.
5. ఏ ఐదు మైలురాళ్ళు లేదా నీ జీవితాన్ని గొప్ప ప్రభావితం చేసి త్రిప్పగలిగిన ఒక ఐదు అంశములు తెలుపగలవా?
6. ఎవరిని చూసి నీవు ఎక్కువ ప్రభావితం అయ్యావు? అలా ఎందుకు ప్రభావితం అయ్యావు? మూడు పేర్లు చెప్పగలవా?
7. రానున్న పది సంవత్సరాలలో నీవు ఎక్కడ వుంటావని అనుకొనుచున్నావు.
8. నీ జీవితంలో ఆశాభంగమునకు కారకములైన 80% అంశాలు ఏవి? మనస్సులోని ఉద్వేగములు ఒత్తిడులేనా? నీకు ఆనందం కలిగించే 80% అంశాలు ఏవి? ఆనందం, వినోదకార్యక్రమాలేనా? ఎందుచేత?
9. చాలా మంది ప్రజలు నిన్ను అర్థం చేసుకోడానికి పొరబడి ఉండవచ్చు, అయితే నిన్నును, నీ నిజ వ్యక్తిత్వాన్ని అర్థంచేసుకోడానికి తగిన మూలసూత్రము (తాళంచెవి) ఏది?
10. నీ జీవితంలో ఉన్నతమైన మూడు అంశాలు, అతిగా బాధించిన మూడు అంశాలు ఏవి? భవిష్యత్తును గూర్చి నీకు నిరీక్షణను కలిగించే మూడు అంశములు ఏవి?

**6 బి : నిర్ణయించుట.... అకస్మికముగా సంభవించే ఆపదలలోను, ఒత్తిడులలోను విలువైన నిర్ణయాలను తీసుకొనవలసి ఉంటుంది.**

ప్రతీ సంవత్సరము ఎక్కువ మొత్తములో జరిగే వ్యాపార సంబంధమైన డబ్బు విషయాలలో ప్రజలు సరియైన నిర్ణయాలు తీసుకోడానికి నేను సహాయం చేస్తూ ఉండేవాడిని. ఈ నిర్ణయాలు చాలా సార్లు తక్కువ సమయములోను ఒత్తిడులలోను తీసుకొనడం జరుగుతుంది. అటువంటి పరిస్థితులలో నేను ఈ క్రింది ప్రశ్నలు అడుగుతాను. తరచుగా ఆ ప్రశ్నలకు సమాదానాలు కూడా వ్రాయుటకు సహాయపడతాయి.

1. ప్రాముఖ్యముగా, ఒక్క వాక్యములో అడిగేప్రశ్న ఎటువంటి నిర్ణయము నేను తీసుకోవాలి? దాని పరిణామము ఏమిటి? ఎవరు? ఏమిటి? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? ఎలాగు, ఎంత?

2. నా మనస్సులోనే సరియైన నిర్ణయము జరిగేలాగున దాని గురించి 24 గంటలు నేను ఆలోచిస్తున్నానా? ఈ నిర్ణయముగురించి ప్రశాంతమైన మనస్సుతో ఆలోచిస్తున్నానా? లేక ఎక్కడ పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదో అటువంటి పరిస్థితులలో విసుగుతో నిర్ణయాలు తీసుకొనుచున్నానా? ఈ నిర్ణయాన్ని బట్టి మనము ఏవిధంగా స్పందించాము? ఇంకా సమాదానాలు దొరకని ఎటువంటి ప్రశ్నలు మనమనస్సులో ఉన్నాయి క్రమముగా వ్రాయుము. ఈ నిర్ణయంకొరకు ప్రార్థిస్తున్నప్పుడు నాకు శాంతికరమైన మనస్సు ఉందా? దేవుని యొక్క నిత్యసంకల్పపు దృకృథములోనుండి దీనిని చూస్తున్నానా?

3. మనము అనుకున్న ప్రణాళిక ప్రకారము జరిగించకపోతే ఏమి జరుగుతుంది?

4. ఇప్పటినుండి రానున్న 5 లేక 10 లేక 100 సంవత్సరాలలో, ఈ నిర్ణయంవలన ఎటువంటి మార్పుజరుగుతుందని తలస్తున్నావు?

5. మనము ఊహించే కీలక సూత్రలు ఏవి? ఆ నిర్ణయాల వలన వచ్చే లాభనష్టాల గురించి మనము ఏమని ఊహిస్తున్నాము? మనము ఊహించే ఊహాలు మనకు లాభదాయక మైనవేనా?

6. ఈ నిర్ణయము సంస్థ ముఖ్య ప్రణాళికను ఏవిధముగా ప్రభావితం చేస్తుంది. ఇది మనలను తప్పుడు త్రోవ పట్టిస్తుందా? లేక మన పనితనాన్ని వేగబరితం చేస్తుందా?

7. ఈ నిర్ణయంలో మనము బయటివారి సలహా సంప్రదింపులు తీసుకొనవలసిన అవసరం ఉందా? మనలో ప్రతీ ఒక్కరు గౌరవము కలిగిన తెలివైన ముగ్గురు సలహాదారుల పేర్లు వ్రాసి వారిలో ఒక్కొక్కరు ఏ విధముగా మనకు సలహా నిచ్చుటలో సహాయపడగలరో ఆలోచించాలి.

ఈ నిర్ణయము తీసుకొనుటలో ఆ ముగ్గురు వ్యక్తిగతముగా ఏ విధమైన సలహాలను

**4. జీవితంలో ప్రాముఖ్యమైనవి :**

నేను చనిపోయేముందు ఒక మూడు చెప్పుకొనదగిన జీవిత ధ్యేయాలు (గురిని చేరడం లేదా సమస్యలను పరిష్కరించడం) నెరవేర్చగలిగితే దేనిని నేను సంపూర్తి చేయ్యాలి.

**5. పది సంవత్సరాలకు గురి :**

రాబోవు పది సంవత్సరములలోపు నేను ఒక మూడు ప్రాధాన్యత కలిగిన పనులు చేయ గలిగితే అవి నా జీవితకాలంలో నేను సమాజానికి ఇవ్వగల వాటిలో 50% మంచి మార్పు తీసుకురాగలవు. అటువంటప్పుడు నేను నెరవేర్చదగిన ప్రాధాన్యత గలిగిన పని ఏది?

**6. ఒక్క సంవత్సరమునకు గురి :**

గురి ఒక్క మాటలో చెప్పాలంటే : ఏ ఒక్కమాట లేదా వాక్యము ఈ రాబోయే సంవత్సర ధ్యేయాన్ని లేదా గురిని సంపూర్తిగా నివ్వగలదు?

అవకాశము : గతించిన సంవత్సరములో అనుకోకుండా వచ్చిన గొప్ప విజయము ఏది, ఎక్కడ? అటువంటి విజయావకాశమును మరలా రానున్న సంవత్సరములో పొందడానికి ఏ మూడు మెట్లు అనుసరిస్తే బాగుంటుంది.

మందు పాతరలు : నేను తక్షణము చూసి జాగ్రత్తపడవలసిన దారిలోని మూడు అడ్డుబండలు లేదా మూడు మందుపాతరలు ఏవి? గత 30 దినాలుగా దేనిని గూర్చి నేను ఎక్కువగా ప్రార్థన చేయుచున్నాను? ఏవిధమైన మూడు మార్పులో నాకున్న 50% సమస్యను తగ్గించగలవు?

3/12/50% : నేను రాబోవు 12 నెలలోను ఒక మూడు గుర్తించదగిన ప్రాధాన్యమైన పనులు చేయగలిగితే అవి రాబోవు పదిసంవత్సరాలలో నేను ఇవ్వగలిగే సేవాపరిచర్యలో 50% మార్పును తీసుకు రాగలుగుతుంది. ఆ మూడు ప్రాముఖ్యమైన పనులు ఏవి?

**7. త్రైమాసిక గురి :**

రానున్న సంవత్సరకాలపు చివరిలో మంచి ఫలితము చూచుటకు, ఇప్పటినుంచి 90 దినాలలోపు 50% మంచి మార్పును కలిగించుటకు గుణించదగిన ఏ మూడు మంచి పనులు చేయాలి?

**8. సంస్థ/వ్యవస్థ :**

ఒక జతపనివారుగా లేదా కుటుంబముగా ఏ మూడు మార్పులు చేస్తే 50% మా నైతిక జీవితాలలో మంచి మార్పు కలుగుతుంది.

**9. ధనము :**

నా ఆర్థిక ప్రణాళికలో పొదుపు నిమిత్తము 20% తగ్గిస్తే (లేదా గుర్తించ తగినంత శాతము తగ్గిస్తే) నేను తీసి వేయవలసిన మొదటి 3 అంశాలు ఏవి? అనుకోకుండా 20% నా ఆర్థిక ప్రణాళికకు లాభమో బహుమానమో వస్తే తక్షణము ఏ మూడు పనులు నేను చేయాలి?

## 10. శ్రేష్ఠమైనది లేదా వస్తుగుణము :

రాబోవు 12 నెలలో 50% నాపనిలో మంచి మార్పు కలుగుటకు, శ్రేష్ఠమైన పని కనిపించుటకు ఏ మూడు మార్పులు నేను చేయాలి.

**ప్రాథాన్యతలు తెలిపే పెద్ద చిత్ర పటము**
**(మీకిష్టమైనంత పెద్దదిగా దీనిని మీరు చేయవచ్చు)**

| ప్రాధాన్యత ముఖ్యవిషయము | తొంబై దినాలు | ఒక సంవత్సరము | పది సంవత్సరములు | ఒక జీవితకాలము |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |

## 6 డి. వ్యవస్థీకరించు... నీ జీవితములో సమయమును సద్వినియోగము చేయుటకు!

వ్యక్తిగత వ్యవస్థీకరణ అనేదిగా ప్రతీ పని దాని స్థానములో ఉంది. అపనిని దాని స్థానంలో ఉంచడానికి మరియు ప్రతీ పనిని కూడా కలిగి యుండాలంటే నీకు నాలుగు ప్రాథమిక సూత్రాలు అవసరం.

చేయవలసిన పనులు – ఒక చిట్టా/పద్దు అది నిన్ను సరియైన మార్గంలో ఉంచుతుంది. అంతేగాక నీ తీర్మానాలను బాధ్యతలను గుర్తుచేస్తుంది.

ఒక కాలెండరు... సమయానికి నీ తీర్మానాలను అమలు చేయుటకు

ఫైలు విధానము : నీ పత్రాలు ఎక్కడ పెట్టావో వెదకుటకు ఇది సహాయ పడుతుంది.

చిరునామాల పుస్తకము : ఇది అందరితోను సంబంధాలు కలిగియుండుటకు సహాయపడుతుంది.

అదేవిధముగా, కలుపు మొక్కలను తీసివేసినట్లుగా కొన్ని, పెరికి వేయుట, తీసివేయుట, నలిపివేయుట అనే వేరొక విదానము కూడా కలదు, ఏవైతే నీవు వ్యవస్థీకరించాలను కోవడం లేదో అవన్నియును తీసి ప్రక్కన పెట్టి వేయాలి. ఈ అవసరం లేని విషయాలే వ్యవస్థీకరించాలన్న ఆలోచనను నిరుత్సాహ పరుస్తాయి.

ఈ నెలలో 10 గంటలు మిగలాలి అనుకుంటే ఈ క్రిందనివ్వబడిన ప్రశ్నలు పదినిమిషాల్లో అడుగుము. వాటిపై దృష్టి నిలుపుము.

1. నాలో ఉన్న ఒకే ఒక బలమైన శక్తి ఏది? ఏ మంచిమని నేను చెయ్యగలను? నాలో ఉన్న సాధారణమైన శక్తులను ఉపయోగించుటకు ఏ ప్రాధాన్యత కలిగిన పని చెయ్యాలి.

2. ఏ మూడు నిర్ణయాలు నాకు ఒత్తిడిని, సమస్యను కలిగిస్తున్నాయి.

3. రానున్న వారం రోజులలో ఒక మూడు పనులు చెయ్యాలను కుంటే, ఏ పనులు చేయ్యాలి?

4. నా దారికి అడ్డుబండలుగా ఉన్న 3 అంశాలు ఏవి? నాకున్న మూడు సాధనసంపత్తి మార్గాలు ఏవి?

5. నేను చనిపోకముందు మూడు పనులు చేయాలి అనుకుంటే అవి ఏ పనులు (పెద్ద చిత్రపటము నీ ముందుంచుకొనుము)

6. సమయమును సద్వినియోగము చేయుటకు ఏ స్వచ్ఛంధసేవా సంస్థలో ఉన్న పదవికి నేను రాజీనామా చెయ్యాలి?

7. ఏ పనిని ఒకటి లేదా రెండు నెలలకు వాయిదా వేయాలను కొంటున్నాను?

8. నేను చేయవలసిన పనుల పట్టిక నుండి ఎవరు 80% పనులు చెయ్యగలరు (దానిని గురించి ఆలోచించు)

9. రాబోయే 90 రోజుల్లో నేను చేయవలసిన 3 పనులు, తద్వారా రాబోయే సంవత్సరకాలంలో 50% మార్పు ఏమిటి?

10. ఈ రోజు నేను చేయవలసిన 6 ప్రాముఖ్యమైన పనులు ఏవి? రేపు చేయవలసిన 6 ప్రాముఖ్యమైన పనులు ఏవి?

**6సి. ప్రణాళిక... ఏ సంస్థకైనా లేదా ఒక పెద్ద పథకం. ఒక అధికారికమైన ప్రణాళిక,**

అనగా ఒక జతపనివారు (గుంపుప్రజలు) కలసి ఊహించి వ్రాసిన కార్యాచరణ నిర్దేశిక. ఇది కార్యాలను నిర్దేశించడానికి, వ్యవస్థీకరించడానికి, ధనము, కొరకు వ్రాయబడినది. (మిగిలిన ఇతర ఊహ ప్రాతిపదికలు బహుషా వివిధరకములైన ఊహాగానాలవలన తప్పుగా అర్థం చేసుకొన్నవి - డాక్టరు. జెర్రీ బాల్లార్డ్).

ఒక ప్రణాళిక వ్రాయబడి ఉన్నట్లైతే అది రకరకాలైన ఊహగానాలను తగ్గించి వేసి, జతపనివారిలో విసుగును, ఒత్తిడులను, తొందరలను తీసి వేస్తుంది.

1976 నుండి ఉన్న అధికారిక (పణాళికా గుంపువారికి ఈ క్రింద నివ్వబడిన అ సూత్రాల **(డి. ఓ.సి. టి. ఓ.ర్)** విధానం ఒక పునాదిగా ఉంది.

**డి – డైరెక్షన్ – నిర్వహించుట**

1. ఏ అవసరతలు కొరకు (మన సంస్థకు బయట) మనము ఎక్కువ ఆలోచనకలిగి ఉన్నాము. వాటిని ప్రత్యేక తరహాలో ఏ విధంగా తీర్చగలము?

2. మనము చేస్తున్న పని ఎందుకు చేస్తున్నాము (ముఖ్య ఉద్దేశ్యము)

3. ఏ ఏ ప్రదేశాలలో (విభాగాలు లేదా శాఖలు) మనము సంవత్సరాల తరబడి పనిచేస్తున్నాము.

4. మనము గుర్తించదగిన 3 పనులను (గురిని చేరుట లేదా సమస్యపరిష్కారాలు) మన శాఖలలో చేయగలిగితే:

*... రానున్న 10 సం॥ లో... 50% మార్పు, అది మన జీవితకాలంలో మార్పుతెస్తే*
*...రాబోయే సం॥ లో... 50% మార్పును అది రాబోయే 10 సం॥లలో మార్పు తెస్తే*
*... రాబోయే 90 దినాలలో... 50% మార్పు అది రాబోయే సంవత్సర కాలంలో మార్పు తెస్తే నీవు ఏమి చేస్తావు?*

**ఓ: ఆర్గనైజేషన్ : సంస్థ / వ్యవస్థ.**

5. ఎవరు దేనికి బాధ్యత కలిగియున్నారు? (హోదాను తెలియ జేయుట). ఎవరు ఎవరిపై బాధ్యతను కలిగి ఉన్నారు (వ్యవస్థను తెలియజేసే పఠము). సరియైన వ్యక్తులు సరియైన హోదాను, స్థితిని కలిగియుండి సరియైన స్థానంలో ఉన్నారా? (కార్యనిర్వాహకాధికారి నిర్ణయం).

**సి. క్యాష్ : ధనము**

6. మన ప్రణాళిక ఆదాయం, ఖర్చులు, ఇతరములు ఎంత?

7. అనుకున్న ఈ ప్రణాళికను మనము భరించగలమా? ఏవిధంగా మనకున్న ధనముతో ముందుకు సాగిపోగలము?

**టి: ట్రాకింగ్ : మార్గాన్ని అనుసరించుట**

8. మనము లక్ష్యము దిక్కుగా పయనిస్తున్నామా? (వివరణ)

**ఓ : ఓవర్ ఆల్ ఎవల్యూషన్ :**

ఆద్యంతం పరిమితి లేదా లోటుపాట్లు తెలుసు కొనుట.

9. మనమండి మనం పొందాలని తీసుకున్న ఖచ్చితమైన నిర్ణయంయొక్క శ్రేష్టత్వం మనం సాధించుచున్నామా?

**ఆర్ : రిఫైన్‌మెంట్ : శుద్ధిచేయుట**

10. పైన పరిమితనిర్ణయం ఆధారముగా లేదా లోటుపాట్లు ఆధారముగా మనము కోరుకున్న లక్ష్యసాధన కొరకు ఏ విధమైన శుద్ధిచేయ్యాలి?

ప్రతీసంవత్సరము ఈ ప్రశ్నలనే టీమునందు ఉపయోగిస్తూ, మీ టీము, రిట్రీట్ ప్రణాళికలు చేయవచ్చును. మీ సంస్థ లేదా వ్యవస్థ ఎంత పెద్దదైనప్పటికిని ఈ ప్రశ్నలు ఉపయోగించ వచ్చును.

## 6 ఎఫ్. ఒత్తిడులలో దృశ్యాలు లేదా విధానాలు చూచుట

ఈ దినము ఎటువంటి తొందరపాటు అనుభూతిని కలిగియున్నావు?

ఈదినము నీవు కలిగియున్న సమస్య దృష్ట్యా ఈ క్రింది ఆలోచనలను కలిగియుండుము.

1. ఊహాగానాలు : వివిధరకాలైన ఊహాగానాలే తప్పుడు అవగాహనకు కారణం. (డా. జెర్రీ బల్లార్డ్) అంతేగాక అవి విసుగునకు, ఒత్తిడులకు, ఉద్రేకాలకు కారణాలుగా ఉంటాయి.
2. అందరూ నిను పోలి ఉండరు. వారి వివిధరకాలైన విధానాలు ప్రస్తుత పరిస్థితిని ఏ విధముగా ప్రభావితం చేస్తాయి.
3. నిర్ణయం తీసుకొనేముందు వాస్తవము ఏమిటో తెలుసుకోవాలి. ఎప్పుడైతే వాస్తవాలు, సత్యాలు విపులముగా తెలుసుకుంటామో అప్పుడే నిర్ణయాలు నీ నుండి బయటకు గెంతుకుంటు వస్తాయి (డా. పీటర్ ఎఫ్. డ్రక్కర్).
4. ''మువ్విద విజయాల'' మీద మనస్సునుంచుము. బేరాలు ఆడవద్దు (బేరమాడుట అనగా నాకు ఎక్కువ, ఇతరులకు తక్కువ మొదలగునవి). విజయము కొరకైన మార్గాలు వెదుకు, ఎదుటి వ్యక్తి విజయం పొందుతాడు, నీతో కలిసి పనిచేయువారు కూడా విజయం పొందుతారు.
5. ఇటువంటి సరిస్థితిలో నీవు దేవుని యొక్క విధ్యార్ధినని మాత్రమే తలంచుగాని, జీవితంలో ఓడిపోయిన వ్యక్తినని మాత్రం అనుకోవద్దు.
6. ఫలితాలకన్న ప్రోత్సాహించే వేరొక విషయమేమియులేదు!
7. ప్రార్ధనలు నీ సమస్యలను దేవుని దృష్టిలో చూడగలుగునట్లుగా చేస్తాయి.
8. సమయానుకూల దృష్టి : మనం చేసేపనిలో మార్పు 1 సం॥ 2 సం॥ 5 సం॥లు 10 సం॥లు 15 సం॥లు 30 సం॥లు 100 సం॥ నిత్యత్వము ఏవిధముగా వ్యత్యాసం చూపుతుంది?
9. నీ టీము (జట్టు) పనివారిని లేదా సభ్యులను నీ సహోదరిలగాను, సహోదరులుగాను, తల్లులుగాను, తండ్రులుగాను పరిగణించుము.
10. ఏది వాస్తవము లేదా అసలు నమూనా... ఎక్కువకాలం వ్యవదియేనా?
11. 50% మార్పు తీసుకురావడానికి రానున్న 90 దినాలలో నీవుతీసుకొను 3 నిర్ణయాలు ఏవి? (స్టీవ్ డగ్లస్).
12. ప్రస్తుతం పనిచేయుచున్నది ఏమి? మరియు పనిచేయునది ఏది?

6జి. భయపడకుండి మాట్లాడుట

ఆధరించు వొస్తవాలు:

★ సందర్భానికి తగినట్లుగా వేసుకొనే దుస్తులు, మనిషిలో ధైర్యాన్ని, తనపై నమ్మకాని పెంచుతుంది.

★ సభికులు మొదటిగా నీ వేషధారణను చూసి నిర్ణయిస్తారు. వారు నిన్ను విడిచి వెళ్ళేముందు నీ హృదయాన్ని చూసి నిర్ణయిస్తారు.

★ నీవు ధైర్యంగా మాట్లాడటానికి వేరొక కారణం, నీవు మాట్లాడదలచిన అంశాన్ని క్షుణంగా తెలిసికొని యుండటమే

★ దేవుని యొక్క సార్వభౌమాధికారంలో, ఎంతమంది సభ్యులైతే ఇక్కడ ఉండాలని నీవు ఊహించావో ఖచ్చితంగా అంతమంది ప్రజలు ఇక్కడ ఉన్నారు. వారు ఈ దినము నీవు చెప్పాలనుకున్న సంగతులు వినడానికి కూర్చున్నారు.

గురి/లక్ష్యము

★ నీ వెంతగా సభికులను ప్రేమిస్తున్నావో అనేదానిమీదనే లక్ష్యం ఉంచు. నిజమైన ప్రేమ భయమును వెళ్ళ గొట్టును. (1 యోహాను 4:18).

★ నీ సంపూర్తియైన ప్రసంగాన్ని పూర్తిగా అవగాహన చెయగలిగేటువంటి ఒక్క మాట లేదా ఒక్క వాక్యము మీద లక్ష్యం ఉంచు.

★ నీవు సేకరించిన అంశాలు, ఏ విధంగా అర్థమంతముగా నీ సభాసభ్యులకు ఉంటుందో అనే దాని మీద నీ గురి ఉంచు. దానికి వారు ఎలా స్పందిస్తారు, స్పందించరు అనేదానిని గూర్చి నీవు ఆలోచించవద్దు.

★ నీవు సేకరించిన అంశాలను గూర్చి, విపులముగా, మొత్తం అంతా ప్రజలకు ఇస్తున్నానా లేదా అనేదానికన్నా, నేను ఎంత అర్థవంతముగా వారికి వివరిస్తున్నాను, ఏ విధంగా వారికి, ప్రసంగానికి మధ్య సంబంధం కలుపుచున్నాను అనేదానిమీద నీ మనస్సును ఉంచు.

మాట్లాడుటకు ముందు నీవు స్పృహలో ఉండు

★ నేను ఇక్కడ ఉన్నది ప్రేమించుటకును, సేవచేయుటకును, బోధించుటకును, ప్రేరేపించుటకును మాత్రమేగాని వారిని అధికంగా ప్రభావితం చెయడాని కో / ఆనందిపచేయడానికో కాదు.

నీ ప్రసంగము

★ మొదటి వాక్యమును కంఠస్థం చేయ్యి, అది ప్రారంభములో బిగ్గరగా మాట్లాడుటకు

ధైర్యాన్నిస్తుంది. అంతేగాక, సభవారిని చూసి కంగారు పడకుండా సర్దుకుపోయే అవకాశాన్ని ఇది కలిగిస్తుంది.

★ ప్రశ్నించుట ద్వారా నీ ప్రసంగం ప్రారంభించు. (సభవారు నీ మీద కన్నా, నీవు మాట్లాడే ప్రసంగం మీద లక్ష్యం వుంచేలాగున నీ ప్రశ్న ఉండాలి) లేదా ఒక చిన్న కథ (సమయాన్ని, స్థలమును సిద్ధచేయుట కొరకు) మరియు అప్పుడు వారి ఏకాగ్రత, ఊహ, నీ మీదనుండి మరలి, నీవు చెప్పుచున్న కథమీద ఉంటుంది.

★ నవ్వించుటలో నీకొక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నీకు హాస్యకథలు నేర్పుగా చెప్పడం రాకపోతే వాటిని పూర్తిగా విడిచిపెట్టుము. సాధారణంగా నీవు అనుసరించు పద్ధతిలోనే హాస్యకథలు చెప్పడం చెయ్యి లేదా పూర్తిగా వాటిని విడిచి పెట్టుము.

★ సందేశాన్ని అందించగల కథలు, ఊపమానాలు, మరియు ప్రసంగ విభజనలు అన్నీ ఒక క్రమములో వ్రాసియుంచుకొనుము.

★ నీవు చేయబోయే ప్రసంగంలోని 1 – 3 అంశాలుగా ఉండి, ఎక్కువ అశక్తిని కలిగించువాటిగాను శక్తివంతముగాను, బిగ్గరగాను, మెల్లనైనస్వరముతోను, కళ్ళకు కట్టినట్టుగా ప్రసంగించుము. బలముగా బోధించుము.

★ నీ సభవారు తిరిగి ఇంటికి వెళ్ళినప్పుడు నీప్రసంగం మర్చిపోకుండా ఉండటానికి ప్రసంగానికి సంబంధించిన ఒక అంశం ఇచ్చి దాని మీద ఆలోచించమను. ఒక పని అప్పగించు... ఒక క్రియచేయమని అడుగు... విన్నదానిని అభ్యాసములో పెట్టమను... నీ ప్రసంగాన్ని బట్టి తప్పనిసరిగా ఒక పనివారు చెయ్యాల్సిందే.

★ నీప్రసంగానికి, సంబంధించి, మొత్తం నీతిని తెలియజేసే ఒక గొప్ప కథ చెప్పడంతో నీ ప్రసంగాన్ని ముగించు. గొప్ప తీర్మానంవైపు నడిపిస్తూ నీ ప్రసంగాన్ని ముగించు. అంతేగాని, గొణుగుతోను, భయంతోనో ముగించ వద్దు. ఒక వేళ ఆకస్మికముగా కూడా నీ ప్రసంగాన్ని నిలిపివేసి కూర్చోవద్దు.

# 7. ఉదహరించుట

*జ్ఞానులు చెప్పు మాటలు ములుకోలలవలెను చక్కగా కూర్చబడి బిగగొట్టబడిన మేకులవలెను ఉన్నవి; అవి ఒక్క కాపరివలన అంగీకరింపబడినట్టున్నవి (ప్రసంగి 12:11).*

**బాబ్ బైహిల్ గారినుండి**

**1. ప్రభావితం చేయుట**

ఒక చిన్న బాబును/పాపను ప్రభావితం చేస్తే...

నీవు ఒక జీవితమునే ప్రభావితం చేయగలుగుచున్నావు

ఒక తండ్రిని ప్రభావితం చేయగలిగితే... ఒక కుటుంబాన్ని ప్రభావితం చేస్తున్నావు.

ఒక అధ్యక్షుని ప్రభావితం చేస్తే ... నీవు ఒక పురపాలక సంఘాన్ని ప్రభావితం చేస్తున్నావు.

ఒక సంఘకాపరిని ప్రభావితం చేస్తే ... ఒక చర్చినే ప్రభావితం చేయగలగుచున్నావు.

ఒక నాయకుని ప్రభావితం చేస్తే ... అతని లేదా ఆమె నాయకత్వమును కోరుకున్న ప్రజలందరిని ప్రభావితం చేస్తున్నావు.

**2. నాయకత్వము:**

నాయకత్వము అనగా తర్వాత ఏమి చేయాలనేది తెలుసుకొని యుండుట, అది ఎందుచేత అంత ప్రాముఖ్యమైనదని గుర్తించుట, అంతేగాక చేతిలోనున్న అవసరతలను, అవసరాలు తీర్చేమార్గాలతో కలిపి వారధి చేసి, అవసరాలు తీర్చబడేలాగున చూడటం.

**3. అనుభవశాలిగా సలహాలనిచ్చుట:**

సలహాలనిచ్చుట అనేది జీవితాంతం ఉన్న సంబంధం, ఈ విధానంలో శిష్యుడు/ శిష్యురాలు తనలో ఉన్న శక్తిని గుర్తించేలాగున సలహాదారుడు సహాయపడతాడు

**4. ఉద్దేశ్యము :**

చివరికి మనం చేసే పని ఎందుకు చేస్తున్నామంటే, దానికి రెండు కారణాలు ఉన్నాయి: మనకొరకు సేవచేయుట లేదా దేవునికి సేవచేయుట.

**5. కాలము / సమయము:**

దేవుని యొక్క కాలము లేదా సమయము పరిపూర్ణమైనది. అది ఒక వేళ నీవు నియమించుకున్న ఉద్రిక్తమయిన కాలనిర్ణయ పట్టికకు వ్యతిరేకముగా ఉన్నప్పటికిని దేవుని కాలమే పరిపూర్ణమైనది.

## డేవిడ్ షిబ్లి గారి నుండి

**1. తక్షణ చర్య**

క్రీస్తు లేకుండా ఎంతో మంది ప్రజలు నశించిపోతున్నారు, క్రీస్తునందు మాత్రమే విమోచన దొరుకుచున్నట్లైతే, సువార్త ప్రకటనకు మించి వేరొక ప్రాముఖ్యమైన విషయం ఏమైనా ఉందా? అందుచేత సువార్త వీలైనంత వేగముగాను, సాధ్యమైనంత దూరప్రాంతములకును ప్రకటించాలికదా?

**2. నిరీక్షణ**

సర్వలోకమునకు సువార్త ప్రకటించుట అనే గొప్ప ఆజ్ఞ నెరవేర్చును గూర్చిన నిరీక్షణ ఎంతో దూరము లేదు. ఒక రోజున అది మహిమ కరమైన వాస్తవముగా చూడగలము.

**3. ప్రముఖమైనది**

ఏది ప్రాముఖ్యమైనదో, దాని కొరకు జీవించుము – మరియు, ఏది ప్రాముఖ్యమైనది? సర్వలోకములో దేవుని కుమారుని ఘనపరచుటయే ప్రాముఖ్యమైనది.

**4. సేవక – నాయకత్వము**

క్రీస్తునిమిత్తము, సువార్త నిమిత్తమును ఎవరైతే తన ప్రాణమునుసహ ఫణంగా పెడతారో అప్పుడు అతనిలోని లేక ఆమెలోని నిజమైన సేవక నాయకత్వము కన్పిస్తుంది.

**5. లెక్క అప్పగించుట**

నిన్ను నీవే సంతోషపరచుకోడానికి జీవిస్తున్నావా లేక సర్వలోకములో ఆయన నామము ప్రకటించబడాలని జీవిస్తున్నావా? నీవు ఏదైతే ఎంచుకుంటావో అది నిజముగా జమకట్టబడుతుంది, అది ఈ లోకంలోను (భవిష్యత్తులోను) మరియు రాబోవు లోకంలో కూడా గుర్తించబడుతుంది. నీవు ఎంచుకున్నదానికి లెక్క అప్పగింపవలసివస్తుంది.

## సేవక – నాయకుని ఉదహరించుట

**1. నిర్ణయము లేదా తీర్మానం తీసుకొనుట**

**2. కార్యసాధకము**

కార్యాచరణ అనేది పనులు సరిగా చేయడం; కార్యసాధకము అనేది సరియైన పనులు చేయడం – పీటర్ ఎఫ్. డ్రక్కర్.

**3. ప్రభావితము**

తప్పుడు విధానాల ప్రారంభమును వ్యతిరేకించాలి. – ఫ్రాన్సిస్ షఫెర్.

**4. చూచేవిధానము లేదా దృక్పథము**

ఒక సంస్థకు చక్కగా సహాయపడే విధానము, దాని దృక్పథము మార్చబడేలా చేయాలంటే మూడు సాధారణమైన, శక్తివంతమైన ప్రశ్నలు ఉన్నాయి? నీవు ఎక్కడ ఉన్నావు? మనము ఎక్కడున్నాము? మనము ఎక్కడికి వెళ్ళుచున్నాము? — టెడ్. డబ్ల్యు. ఎంగ్‌స్ట్రోమ్.

**5. సేవకుని స్థితి**

సాధారణంగా ఒకసేవకుడు ఉన్నప్పటికిని వేరొక సేవకుని పెట్టుకొనేంత పని ఉంటుంది మనకున్న పరిధి ఎప్పుడు కిక్కిరిసిన పనిలో ఉంటుంది, కాని మంచిగా చేయగల పనివానికి పని ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. — లేరోయ్ ఎయిమ్స్.

**6. దృక్పథము**

తన దగ్గర ఉంచుకుంటే ప్రతిఫలంలేదని ఎదుటి వారికి ఇచ్చాడు, మరలా పొందడానికే ఇచ్చాడు కాబట్టి, అతను ఏమి పోగొట్టుకోలేదు. అందుచేత అతను వెర్రివాడేమి కాదు.

— జిమ్ ఎల్లియట్ .

**7. ఉన్నతిని ఆపాదించగలిగే పరిస్థితి**

పైన గాలిలో ఎగురుచున్న పక్షిరాజు నదులను ఎలా దాటాలి అని చింతపడదు.

— గ్లాడ్స్ అయిల్వార్డ్.

**8. విశ్వాసము**

దేవునికొరకు గొప్ప పనులు చేపట్టుము. దేవుని యొద్దనుండి గొప్పకార్యములకై ఎదురుచూడుము. — విలియమ్ కేరి.

**9. సామర్థ్యత**

సాధారణంగా మనలో ప్రతీవారికి ఒక ఎంపిక ఉంటుంది; వైరుధ్యపు జీవితం మరియు విస్తరణం. చిన్న ధృక్పదాలు కలిగిన జీవితం మరియు మన పరిధులను విస్తరింపజేయడం. అంతేగాక, పెద్ద పెద్ద దర్శనములు మరియు ప్రణాళికలు; సంతృప్తి కరమైన జీవితము లేదా స్వార్థములేని జీవితము, క్రీస్తువలే పంచుకోవడం మొదలగునవి.

— జాన్ ఆర్ మోట్.

**10. అభివృద్ధి**

ప్రభువా ! నీతో ఎక్కడి కైననూ సరే! ముందుకు పోవుటకే సహాయము చేయుము.

— డేవిడ్ లివింగ్‌స్టన్.

# 8. కంఠస్థము

***నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను (కీర్తన 119:11).***

*తనయెడల యథార్థహృదయముగల వారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది (**2 దినవృత్తాంతములు 16:9**).*

*నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతముల వరకు సొత్తుగాను ఇచ్చెదను (**కీర్తన 2:8**).*

*నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను, గూఢమైన సంగతులను నీకు తెలియ జేతును. (**యిర్మియా 33:3**)*

*అయితే యేసు వారి యొద్దకు వచ్చి – పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు! నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాని వారితో చెప్పెను (**మత్తయి 28:18-20**). తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను (**యోహాను సువార్త 1:12**).*

*దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను ( **యోహాను 3:16**).*

*అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ, సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురు (**అపో.కా 1:8**).*

*ఏ భేదము లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (**రోమా 3:23**).*

*ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము (**రోమా 6:23**).*

అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని  నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు! ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును ***(రోమా 10:9,10,13).***

కాబట్టి సహోదరులారా! పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది మీరు ఈ లోక  మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సుమారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి ***(రోమా 12:1,2).***

కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను మిమ్మును నింపునుగాక ***(రోమా 15:13).***

సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్పమరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింప గలిగినంత కంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడ నియ్యుడు. అంతేకాదు,  సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగ జేయును ***(1 కొరింథి 10:13).***

నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేనుకాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు, నేనిప్పుడు శరీరమందు  జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను ***(గలతీ 2:20).*** మరియు మద్యములో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మ పూర్ణులైయుండుడి ***(ఎఫెసీ 6:18).***

మీలో ఈ సత్క్రియ నారంభించిన వాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢీగా నమ్ముచున్నాను ***(ఫిలిప్పీ 1:6).***

నన్ను బలపరచువాని యందే నేను సమస్తమును చేయగలను ***(ఫిలిప్పీ 4:13).***

కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరము తీర్చును ***(ఫిలిప్పీ 4:19).***

నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము ***(2 తిమోతి 2:2).***

*దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము (2 తిమోతి 2:15).*

*ధనాపేక్షలేనివారై మీకు కలిగిన వాటితో తృప్తిపొంది యుండుడి. నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా (హెబ్రీ 13:5).*

*యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు, అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును (హెబ్రీ 13:8).*

*అటు తరువాత నేను చూడగా, ఇదిగో, ప్రతి జనములో నుండియు, ప్రతి వంశములో నుండియు, ప్రజల నుండియు, ఆయాభాషలు మాటలాడు వారిలో నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై, ఖర్జూరపు మట్టల చేత పట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను నిలువబడి! – సింహాసనాసీనుడైన మా దేవునికిని గొఱ్ఱె పిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి (ప్రకటన 7:9,10).*

# 9. కోత / పంట

***తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడి (మత్త 9:38).***

మన ప్రభువు ఇచ్చిన గొప్ప ఆజ్ఞక్రింద మనము బ్రతుకుచూ, సేవచేయుచున్నాము; మీరు వెళ్ళి, సమస్తజనులను శిష్యులనుగా చేయుడి (మత్తయి 28:19). మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి (మార్కు 16:15).

నేను గొప్ప ఆజ్ఞక్రింద ఉన్న క్రైస్తవుడను, ఎందుచేతననగా...

1. **యేసుక్రీస్తు యోగ్యమైనవాడు.** *ఆయన నామము నిమిత్తము బయలుదేరిరి (3 యోహాను 7 వాక్యము).*
2. **తండ్రి ఎదురు చూస్తూ ఉన్నాడు.** *కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యయము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచూ, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు (2 పేతురు 3:9).*
3. **పరిశుద్ధాత్ముడు సంచరిస్తూ ఉన్నాడు.** *అన్యజనులలో జరుగునది చూడుడి, ఆలోచించుడి, కేవలము విస్మయమునొందుడి. మీ దినములలో నేనొక కార్యము జరిగింతును, అలాగు జరుగునని యొకడు మీకు తెలిపినను మీరతని నమ్మక యుందురు (హబక్కుకు 15).*

4. **పొలములు తెల్లబారి కోతకు వచ్చియున్నవి.** ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురుగదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి. అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవి (*యోహాను 4:35*).

5. **ప్రజలు నశించి పోవుచున్నారు.** దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (*యోహాను 3:16*).

6. **అన్యజనులు అవసరతలలో ఉన్నారు.** రాజులందరు అతనికి నమస్కారము చేసెదరు. అన్యజనులందరు అతని సేవించెదరు. దరిద్రులు మొఱ్ఱపెట్టగా అతడు వారిని విడిపించును. దీనులను నిరాధారులను అతడు విడిపించును (*కీర్తనలు 72:11,12*).

7. **నేను ఆజ్ఞాపించబడ్డాను.** కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు! నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (*మత్తయి 28:19,20*).

8. **మనము లెక్క అప్పగింపవలసి ఉంది.** ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే, దేహములో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును (*2 కొరింథి 5:10*).

9. **అవకాశములు తక్కువగా ఉన్నాయి.** పగలున్నంత వరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను. రాత్రి వచ్చుచున్నది. అప్పుడెవడును పనిచేయలేడు. (*యోహాను 9:4*).

10. **మనకు ఒక గమ్యముకలదు.** అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచారము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు (*1 పేతురు 2:9*).

# 10. పరలోకము!

*మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక, మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడ బారనిదియు నైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింప జేసెను (1 పేతు 1:3-4).*

మార్టిన్ లూథర్ గుర్తించిన దేమనగా, తన కేలెండరు మీద గుర్తించదగిన ప్రాముఖ్యమైన రెండు దినములు ఉన్నాయి: ఈ దినము మరియు ఆదినము. అది నిజమే - ఆ రాబోయేదినము కోసము ఈ దినముననే మనము సిద్ధపడాలి. మరియు ఆదినము ఈ దినమునకు తగిన అర్థము నిచ్చును.

త్వరలో ఒకానొక దినమున మనమందరము యేసుక్రీస్తు యెదుట నిలబడుదుము మరియు మనము ఆయన కొరకు చేసిన సేవకు లెక్క అప్పగించుదుము. ఈ సత్యము లేదా వాస్తవము మనలను స్థిరముగాను, సహనముతోను, క్రైస్తవ ఫలము మనలో ఫలించులాగున పరిశుద్ధాత్మలో నమ్మికముంచులాగునను మనలను ప్రోత్సహించాలి. ఆ దినమున, చివరిగా, చిరకాలము కొనసాగుట కొరకు త్రాసులను సరితూచును.

ఈ భూమి మీద నీ జీవితకాలపుచివరిలో, నీవు ఈ క్రింది విధముగా చెప్ప గలిగి ఉండాలి. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని విశ్వాసమును కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతికిరీటముంచబడియున్నది. అ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అదినాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను ఆపేక్షించు వారికందరికిని అనుగ్రహించును **(2 తిమో 4:7,8)**.

జే. హెచ్. త్రోన్‌వెల్ చెప్పినదేమనగా, సంఘము తాను ఎదురుచూచే గొప్ప మహిమ పొందుటకు లేచి ముందుకొచ్చినట్లయితే, అది దానిముందున్న సమస్యలను ఎదుర్కొవడానికి ఆశక్తితో ముందుకు వస్తుంది. మనము యేసుతో పరలోకములో సదాకలము జీవించుదుమన్న నిరీక్షణ ఈ ప్రస్తుత కాలపు శ్రమలను ఎదుర్కొని విజయము సాధించుటకు అవసరమైన శక్తిని మనకు అనుగ్రహించును.

పౌలు ప్రార్థించినదేమనగా మరియు మీ మనోనేత్రములు వెలిగింప బడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపు వలనైన నిరీక్షణ యెట్టిదో... **( ఎఫెస్సీ 1:17)**.

భవిష్యత్తును గూర్చిన గొప్ప దర్శనము, వర్తమానమును గూర్చిన విపులమైన అవగాహన కలిగించును. క్రీస్తును గూర్చిన గొప్ప దర్శనము సేవకులైన - నాయకుల పిలుపును గూర్చి విపులమైన అవగాహనము కలిగించును.

పరిశుద్ధ గ్రంథము తెలియజేయునదేమనగా, దేవుడు మన కన్నులనుండి ప్రతి బాష్పబిందువును తుడిచివేయును **(ప్రకటన 7:17)**. ఆ దినమందు మహా సముద్రమంత, ఆయన ప్రేమలోను

కరుణలోను మన ప్రతి విధమైన బాధ, నిరాశ నిస్పృహలను కడిగివేయును. అయితే ఇప్పుడు నీవు సందిగ్ధావస్థలో ఉన్న పోరాటములలో ఉన్నావేమో, అయినప్పటికిని, నీ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికిని అన్ని వేళలా గుర్తుంచుకోదగిన విషయమేమనగా...

*యేసుక్రీస్తే విజయము పొందువాడు!* ఒకానొకదినమందు ప్రతిమోకాలు ఆయన ముందు ఒంగాలి, మరియు ప్రతీనాలుకా యేసును ప్రభువుగా ఒప్పుకోవాలి. ప్రస్తుతము ఉన్న ప్రపంచపు ఆధిపత్యమునకు ఆ దినమున ఏవిధమైన విలువ ఉండదు. ఈ భూగోళానికి యుద్ధము నిర్ణయమైపోయింది. యేసే పరిపాలిస్తాడు.

*నీవు విజయము పొందబోవుచున్నావు!* నీవు యేసుయొక్క రక్తమును బట్టి కొనబడ్డావు కాబట్టి, ఆయన నీ పట్ల ఎంతో ఆశక్తి కలిగియున్నాడు. పూర్తిగా నీ వర్తమానములోగాని, భూతకాలములోగాని (గతించిన కాలము), రాబోవు కాలములోగాని, ఏదియు నిన్ను ఆయన ప్రేమనుండి విడదీయలేదు. మానలో ప్రారంభించబడినది ఆయన కొనసాగించి సంపూర్తి చేస్తానని వాగ్ధానం చేసాడు. (ఫిలిప్పీ 1:6).

*సంఘము విజయము పొందబోవుచున్నది!* శ్రమలు, హింసలు తాత్కాలికము. గొప్ప ఆజ్ఞనేరవేర్పు ఒకానొకదినమున జరుగుతుంది. అది ఎంతో దూరములో లేదు – అది మహిమ కలిగిన వాస్తవముగా ఉంటుంది. పరలోకము ఆయనను స్తుతులతో పోగడుట మాత్రమేగాక సముద్రము జలముతో నిండియున్నట్టు లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండును (యెషయ 11:9).

**యేసు త్వరగా వచ్చుచున్నాడు! పరలోకము వాస్తవమైనది! నిత్యత్వము చిరకాలము నిలిచేది!**


**ADDITIONAL RESOURCES FROM GLOBAL ADVANCE**

www.globaladvance.org

**A force in the earth**

**Ultimate Success : Laying up your treasures in heaven**

**Everything I need to know I learned in sunday school**

**Heaven's Heroes**

**Now that you are His**

**Challenging quotes for world changers**

**Recapturing your dreams**

**The Missions Addiction**

**ADDITIONAL RESOURCES FROM MASTERPLANNING GROUP**

www. master-planning.com

**Asking to Win!**

**The Effective Board Member**

**Confident Leadership (30 days to) Masterplanning**

**Mentoring Confidence In Finding A Mentor and Becoming One**